RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in








సంపుటి -13 సంచిక - 411 | 26 శుక్రవారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--


## కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు: కేటీఆర్



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ, మండల స్థాయి జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి కనీస గుర్తింపు, గౌరవం లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల హెల్త్ కార్డ్స్, ఇళ్ల స్థలాలు, అర్హులైన విలేకరులందరికీ కొత్త అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇతర హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. "రైతులకు రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ అని చెప్పి సగం మందికే చేశారు. రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు అడ్రస్ లేవు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల కల్పన అని చెప్పి నమ్మించి నట్టేట ముంచారు" అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై జనం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని... అటు కరెంట్ కోతలు, ఇటు సాగునీటి ఇబ్బందులు చూసి మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

# మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ..

## తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం



తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణ భారత జలవనరుల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని మునీరాబాద్‌లో నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల రైతాంగ భవిష్యత్తుకు కొత్త ఆశలు నింపుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం గేట్ల పునరుద్ధరణను కేవలం ఇంజినీరింగ్ విజయంగా చూడలేమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని కరవు ప్రభావిత ప్రాంతాలకు ఇది కీలక మైలురాయిగా మారుతుందని చెప్పారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురంతో పాటు తెలంగాణలోని పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న నీటి కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశాలు సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల విలువైన జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు, వివాదాలు పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తుంగభద్ర వేదికగా మూడు రాష్ట్రాల మధ్య జరుగుతున్న చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని సీఎం తెలిపారు. ఇదే స్ఫూర్తితో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకాల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇప్పటికీ రాష్ట్రానికి పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలోని తెలంగాణ రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలు సహకార భావంతో వ్యవహరించాలని కోరిన సీఎం, పరస్పర అవగాహనతో ముందుకు సాగితేనే మూడు రాష్ట్రాల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు.

## మీ కుటుంబానికే ఇలా జరిగితే?..

### బాధితుల పట్ల అమర్యాదగా నడుచుకుంటే ఊరుకోం: సజ్జనార్



హైదరాబాద్ పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల కొందరు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో అమర్యాదగా, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి నేర సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "కష్టాల్లో ఉండి, మానసిక వేదనతో ఆసరా కోసం పోలీస్ స్టేషన్ గడప తొక్కే ప్రజలతో వ్యవహరించాల్సిన పద్ధతి ఇదేనా?" అంటూ అధికారులను సజ్జనార్ నిలదీశారు. కొన్ని స్టేషన్లలో రిసెప్షనిస్టులు, పరిపాలనా బాధ్యతలు చూసే అడ్మిన్ ఎస్సైల ప్రవర్తన సరిగా లేదని, సమయపాలన కూడా పాటించడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యవేక్షణ లోపించినందుకు కొందరు ఇన్‌స్పెక్టర్లకు ఇప్పటికే ఛార్జిమెమోలు జారీ చేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు సీపీ సజ్జనార్ ఒక వినూత్న వ్యూహాన్ని అమలు చేశారు. ఆయన స్వయంగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారు. కొందరు పోలీసు అధికారులనే సాధారణ పౌరులుగా, సివిల్ డ్రెస్‌లో ఫిర్యాదులు చేసేందుకు నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు పంపించారు. అక్కడ సిబ్బంది స్పందించిన తీరు, వారికి ఎదురైన అనుభవాలపై నివేదిక తెప్పించుకున్నారు. ఈ రహస్య ఆపరేషన్‌లో దాదాపు 12 పోలీస్ స్టేషన్లలో సిబ్బంది తీరు దారుణంగా ఉన్నట్లు వెల్లడైంది. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారితో రిసెప్షనిస్టులు, ఏఎస్సైలు కఠినంగా మాట్లాడటం, అది తమ పరిధిలోకి రాదంటూ పక్క స్టేషన్లకు నెట్టేయడం, సూటిపోటి మాటలతో వేధించడం వంటివి ఈ తనిఖీల్లో బయటపడ్డాయి. అంతేకాకుండా, ఫిర్యాదును వెంటనే స్వీకరించకుండా 'రేపు రా.. మాపు రా..' అంటూ బాధితులను రోజుల తరబడి తిప్పించుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సజ్జనార్ భావోద్వేగంగా మాట్లాడారు. "మీ కుటుంబ సభ్యులే ఏదైనా సమస్యపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు, అక్కడ ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులే ఎదురైతే మీరెలా భావిస్తారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి" అని హితవు పలికారు. ఇకపై ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సస్పెన్షన్లు, బదిలీలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## రియల్ ఎస్టేట్‌ను బొంద పెట్టింది రేవంత్ ప్రభుత్వమే: కేటీఆర్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు రియల్ ఎస్టేట్‌పై గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రంగాన్ని పూర్తిగా దెబ్బతీశారని విమర్శించారు. చేవెళ్ల నియోజకవర్గంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు రూ.కోటి పలికిన ఎకరం భూమి ప్రస్తుతం రూ.50–60 లక్షలకు కూడా కొనుగోలుదారులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్‌పై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. షాబాద్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్స్‌పన్ వంటి అంతర్జాతీయ సంస్థలను తీసుకొచ్చామని చెప్పారు. పరిశ్రమల విస్తరణతో ఒకప్పుడు రూ.30 లక్షలు ఉన్న ఎకరం భూమి విలువ రూ.3 కోట్లకు చేరిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఎన్నికల హామీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. రైతు బంధు, దళిత బంధు, ఇందిరమ్మ ఇళ్లు, అసైన్డ్ భూముల పట్టాల అంశాల్లో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. గత ప్రభుత్వ అప్పులపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు తమ పాలనలో చేసిన అప్పుల లెక్కలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసమే ఖర్చయ్యాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## బస్సులో ప్రయాణించిన సీఎం విజయ్



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఈరోజు చెన్నైలో రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులో ప్రయాణించారు. తమిళనాడు వ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి, కనెక్టివిటీని పెంచడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 300 బస్సులను ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లో ప్రవేశపెట్టింది. ఈ బస్సులను విజయ్ అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. బస్సులను ప్రారంభించిన వెంటనే విజయ్ ఒక బస్సు ఎక్కారు. తెల్లటి చొక్కా, కళ్లద్దాలు ధరించి పక్కా స్టైలిష్ లుక్‌లో కనిపించిన సీఎం విజయ్.. కండక్టర్ సీటు పక్కన కూర్చుని బస్సు సిబ్బందితో ముచ్చటించారు. తోటి మంత్రులు పక్కనే నిలబడి చూస్తుండగా... కండక్టర్‌తో సరదాగా నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. బస్సు దిగే ముందు డ్రైవర్ సీటు వద్దకు వెళ్లి, అతని భుజం తట్టి అభినందించిన ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

- వెనెజువెలాను అతలాకుతలం చేసిన జంట భూకంపాలు
- ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మోదీ
- అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందిస్తామన్న ప్రధాని



భీకర జంట భూకంపాలు వెనెజువెలా దేశాన్ని అతలాకుతలం చేశాయి. ఈ శతాబ్ద కాలంలోనే అత్యంత శక్తిమంతమైనవిగా నమోదైన ఈ భూకంపాల విధ్వంసంపై భారత ప్రధానమంత్రి మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... విపత్తు బాధితులకు, వెనెజువెలా ప్రభుత్వానికి భారతదేశం తరఫున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కష్టకాలంలో వెనెజువెలాకు అవసరమైన అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం వెనెజువెలాలోని మోరోన్ నగరానికి పశ్చిమంగా కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే 7.2 మరియు 7.5 తీవ్రతతో ఈ జంట భూకంపాలు సంభవించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. దీని ధాటికి రాజధాని కరాకస్ సహా పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ భూకంపం సృష్టించిన వైబ్రేషన్స్ దాదాపు 1,700 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రెజిల్‌లోని అమెజాన్ అటవీ ప్రాంతం వరకు కూడా తెలిసివచ్చాయంటే దీని తీవ్రత ఎంత భయంకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భూకంపం సృష్టించిన నష్టంపై వెనెజువెలా తాత్కాలిక ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్ స్పందిస్తూ... పలు రాష్ట్రాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగిందని, రాజధానిలోని ప్రధాన విమానాశ్రయమైన 'సిమోన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం' తీవ్రంగా దెబ్బతినడంతో దాన్ని పూర్తిగా మూసివేశామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పాటు, పరిస్థితి దారుణంగా ఉండటంతో దేశంలోని హెల్త్ స్టాఫ్ (ఆరోగ్య సిబ్బంది) అందరూ అత్యవసర విధులకు హాజరుకావాలని 'మెడికల్ ఎమర్జెన్సీ' ఆర్డర్స్ జారీ చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## తెలంగాణలో ప్రతి గిరిజన. ఆదివాసి ఎరుకల విద్యార్థులకు గురుకుల పాఠశాలలో. సీట్లు ఇవ్వాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్
ఈరోజు హైదరాబాదులో మాసాబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో గురుకులం పాఠశాల డైరెక్టర్ గారి కార్యాలయం సమావేశం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల. ఆదివాసి గిరిజనులకు దళితులకు విద్యార్థులు గురుకుల పాఠశాలలో నవోదయ ఏకలవ్య పరీక్ష రాసి సీటు రానివారందరికీ తప్పకుండా అడ్మిషన్ ఇవ్వాలని. ప్రభుత్వాని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్మీ. పార్టీ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు కొంగరి అశోక్. ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉంద్రాతి రవి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం తక్షణ చర్యలు చేపట్టాలి

### డాక్టర్ వరప్రసాద్

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా వీరాంజనేయ స్వామి గారికి ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ కాకినాడ
కాకినాడ, జూన్ 24:
రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) మరియు ఇతర బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగుల సంక్షేమ మరియు వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారికి కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.
వినతిపత్రంలో ప్రధానంగా గత ప్రభుత్వం రద్దు చేసిన 28 సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని, రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, ఉపాధి, గృహనిర్మాణం, స్వయం ఉపాధి మరియు ఆరోగ్య రంగాల్లో ఈ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద బాధితులకు అందాల్సిన పరిహారం, ఆర్థిక సహాయం మరియు పింఛన్లు అనేక ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డా. పిట్టా వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పట్టణ శాసనసభ్యులు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) గారు, ఎమ్మెల్సీ శ్రీ పేరాభత్తుల రాజశేఖర్ గారు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కొల్లాబత్తుల అప్పారావు గారు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీ డోలా వీరాంజనేయ స్వామి గారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఓయూ రసాయన శాస్త్ర విభాగంలో డిజైన్ సెమినార్ల నిర్వహణలో అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ వేయాలి

### అధికార దుర్వినియోగనికి పాల్పడ్డ ప్రొఫెసర్లపై కఠిన చెర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఓయు కార్యదర్శి లెనిన్ డిమాండ్



హైదరాబాద్, జూన్ 25: ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో పీహెచ్.డి. పరిశోధక విద్యార్థుల డిజైన్ సెమినార్ల నిర్వహణలో అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చాయని, రసాయన శాస్త్ర విభాగంలో డిజైన్ సెమినార్ల నిర్వహణలో అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ వేసి, కమిటీ నివేదిక ప్రకారం అధికార దుర్వినియోగనికి పాల్పడ్డ ప్రొఫెసర్లపై కఠిన చెర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఓయు కార్యదర్శి ఐ.లెనిన్ లు డిమాండ్ చేసారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగంలో పీహెచ్.డి. పరిశోధక విద్యార్థుల డిజైన్ సెమినార్ల నిర్వహణలో తీవ్రమైన అక్రమాలు మరియు అధికార దుర్వినియోగం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఓయూ అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా. కృష్ణంరాజు పర్యవేక్షణలో ఉన్న ఒక పీహెచ్.డి. విద్యార్థికి డిజైన్ సెమినార్ నిర్వహించకుండానే పూర్వ తేదీతో (గ్రతీవ-ఘ్వ్వ) డిజైన్ సెమినార్ నివేదిక జారీ చేసారని, ఈ ప్రక్రియకు రసాయన శాస్త్ర విభాగాధిపతి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ మరియు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు ప్రొఫెసర్ విజ్జులత, అలాగే రసాయన శాస్త్ర విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ మరియు ఎంఎంటీఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, విషయ నిపుణుడు ప్రో. సక్ రామ్ సహకరించినట్లు తెలిసిందన్నారు. డిజైన్ సెమినార్లు పూర్తి చేయని లేదా సమర్పించని సుమారు 80 మంది పీహెచ్.డి. విద్యార్థులను కట్ ఆఫ్ డేట్ పేరుతో తదుపరి విద్యా ప్రక్రియలకు అనుమతించకపోయినప్పటికీ, ఒక ప్రత్యేక విద్యార్థికి అనుచితంగా మినహాయింపు ఇవ్వటం ఏమిటని అయన ప్రశ్నించారు. ఒక విద్యార్థికి ప్రత్యేకంగా అనుమతి ఇవ్వడంపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయని, ఓయూ వైస్ ఛాన్సలర్ తక్షణమే జోక్యం చేసుకొని అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరిపి ఆరోపణలు నిజమైతే అక్రమాలకు పాల్పడ్డ ప్రొఫెసర్లను సస్పెండ్ చేయాలనీ పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేసారు. లెనిన్ మాట్లాడుతూ ఓయూ రసాయన శాస్త్ర విభాగంలో జరిగిన అక్రమాలు దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతిస్తున్నాయన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారాన్ని దుర్వినియోగం సిగ్గుచేటన్నారు. ఓయూ రసాయన శాస్త్ర విభాగంపై వచ్చిన ఆరోపణలపై నిష్పాక్షికమైన, సమగ్రమైన విచారణను నిర్వహించి వాస్తవాలను వెలికితీసి, ఆరోపణలు నిజమని తేలిన పక్షంలో, సంబంధిత ప్రొఫెసర్లపై కఠిన చెర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ పోరాటాలు తీవ్రతరం చేస్తుందని ఐ. లెనిన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు ఉప్పల్ ఉదయ్ కుమార్, సహాయ కార్యదర్శి ఆశ్వన్ కుమార్, ఉపాధ్యక్షులు దొంది రామ్, నేతలు సుమన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన పోలీస్ కమిషనర్



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలోని మహిళా పోలీస్ స్టేషన్-1ను సందర్శించి, నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు, కార్యాచరణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.అనంతరం రంగంపేటలోని మహిళా పోలీస్ స్టేషన్2లో ప్రస్తుతం కొనసాగుతున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం నిర్వహణ విధానం, కేసుల పరిష్కార ప్రక్రియ, నిర్వహిస్తున్న రికార్డులు, నమోదు పుస్తకాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కౌన్సిలర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు, బాధ్యతలు, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల గురించి కూడా పోలీస్ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ పి.సదయ్య, మహిళా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సూర్యప్రసాద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్, సర్వోదయ కార్యదర్శి డా. దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్



హైదరాబాద్, జూన్ 24: రిజర్వేషన్ పేరు మీద గిరిజన ఓట్లను దండుకోవడం కోసం బస్సు యాత్ర పెట్టడం సిగ్గుచేటు అని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ అన్నారు. బస్సు యాత్ర సందర్భంగా గురువారం ఉదయం నరసింహ నాయక్ ను ఆయన ఇంటి దగ్గర పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. లంబాడీలకు రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చినట్టుగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ ను కల్పించడం జరిగింది కానీ, కాంగ్రెస్ పార్టీ ఏదో లంబాడి జాతిని ఉద్ధరించినట్టుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాముల నాయక్, ప్రస్తుత ఎమ్మెల్సీగా ఉన్న శంకర్ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ వారి నియోజకవర్గం, లంబాడీల అభివృద్ధి కోసం ఏమీ అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి, సేవాలాల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# ప్రతి మనిషికి ఫిట్నెస్ అవసరం

### : హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ నరాల వెంకటేష్




హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఇబ్రహీంపట్నం
ఇబ్రహీంపట్నం మండలంలో సిక్స్ ప్యాక్ జిమ్ నీ నూతనంగా ప్రారంభోత్సవానికి జిమ్ ఓనర్స్ బొల్లా మహేందర్, కృష్ణ గార్లు హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నరాల వెంకటేష్ గారిని ఆహ్వానించడం జరిగింది. వారికి శాలువా కప్పి పూల బొకేతో సన్మానించడం జరిగింది. హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ గారు మాట్లాడుతూ ప్రతి యువకులకు, పెద్దలకు జిమ్ వర్కౌట్ ప్రతిరోజు రెండు గంటల పాటు అవసరమని జిమ్ చేయడం వల్ల బ్లడ్ సర్కులేషన్ మంచిగా జరిగి ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేశారు. అంతేకాకుండా మన ఆత్మ రక్షణ కోసం ఎంతో అవసరమని ప్రతి పౌరుడు వారి ఫిట్నెస్ పెంచి మాన దేశ రక్షణలో ఉన్నటువంటి ఆర్మీలా తయారు కావాలని కోరారు. దీనికి దీటుగా మహేందర్ ఓనర్ గా మరియు కోచర్గా సొంతంగా సిక్స్ ప్యాక్ జిమ్ నీ నూతనంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 15 సంవత్సరాల నుండి ఎంతోమంది బాడీ బిల్డర్లు ను తయారు చేసిన ఘనత మహేందర్ కు ఉందన్నారు. గత 15 సంవత్సరాల క్రితం మేమిద్దరం కలిసి జిమ్ వర్కౌట్ చేసినమని తెలియజేశారు. ఈరోజు మహేందర్ గారు జిమ్ వర్కౌట్ సంబంధించిన వసతులతో కలిగి అందరికీ అందుబాటులోకి తీసుకురావడం నాకు చాలా సంతోషంగా ఉందని హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ గారు హర్ష వ్యక్తం తెలియజేశారు.



తెలంగాణ దీ=ూ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుతాడి సురేష్ కలిసి పుష్పగుచ్ఛంఇవ్వడం జరిగింది..కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

## లంచం కేసులో మహిళా తహసిల్దార్ అరెస్ట్.. జైలుకి తరలింపు.



**తాసిల్దార్ సుచరిత ఇంటిలో దొరికిన నోట్ల కట్టలు**

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి అశోక్
షామీర్పేట్ తహసిల్దార్ సుచరిత 30 లక్షల లంచం కేసులు ఈరోజు ఏసీబీ రైడ్స్ చేసి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. లంచం కేసులో పట్టుబడ్డ తాసిల్దార్ సుచరిత ఇంటిలో 5 కోట్ల 5 లక్షల ఆస్తులు బయటపడ్డాయి. 1.2 కోట్ల విలువైన డైమండ్లు బంగారం గుర్తించారు. 3 ప్లాట్లు, 2 ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములు 12 లక్షల నగదు 38 లక్షల బ్యాంక్ డిపాజిట్లు 2 కార్లు ఉన్నట్లు గుర్తించారు. తాసిల్దార్ సుచరిత జుడిషియల్ కస్టడీలో ఉన్నారు

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
26 శుక్రవారం జూన్ 2026

# మహిళలు ,శిశువుల రక్షణకు ప్రత్యేక చట్టం

## బి.ఎస్ పి నేత సూదికొండ మాణిక్యాలరావు



రాష్ట్రంలో మహిళలు చిన్నారుల మీద నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అందుకోసం ప్రస్తుతం ఉన్న వాటికంటే మరింత కఠినంగా చట్టాలు అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ సూదికొండ మాణిక్యాలరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఫోరమ్ ఫర్ సోషల్ రైట్స్అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన అప్పారావు తో కలిసి అనకాపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారిణి శ్రీ లక్ష్మి కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల మీద అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని ఈ మధ్య కాలంలో అభం శుభం తెలియని చిన్నారుల మీద కూడా ఈ మధ్యకాలంలోఅనేకమైన దుర్మార్గమైన సంఘటనలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు వ్యక్తిగత కక్షలు కుటుంబ కలహాల నేపథ్యంలోను చిన్నారులపై అఘాయిత్యానికి పాల్పడుతున్నారని వారి మీద కఠినమైన చర్యలు చేపట్టాలని వారిని కఠినంగా శిక్షించడం ద్వారా ఇతరులు ఎవరు అటువంటి నేరాలకు పాల్పడకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని చట్టాలను మరింత కఠినతరం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# ఉద్యోగుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

## – మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు మేలు జరిగే విధంగా నిర్ణయాలు చేయడం వల్ల, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలు, షెడ్యూల్ తొమ్మిది పది సంవత్సరాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పదవి విరమణ వయసును 60 సంవత్సరాలు నుండి 62 కు సంవత్సరాలకు పెంచేందుకు మంత్రివర్గశీ ఆమోదం తెలిపిందని, 2004 సెప్టెంబర్ కు ముందు సెప్టెంబర్ కంటే ముందు జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వివిధ కారణాలతో కాంట్రిబ్యూటరీ పెన్షన్ అమల్లోకి వచ్చిన తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలకు తాజాగా మంత్రి వర్గం ఆమోదం తెలపడం వల్ల 11 వేల మంది ఉద్యోగులకు సిపిఎస్ నుండి ఓపిఎస్ కు లబ్ది పొందారని ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ సంఘాల్లో ఆనందోత్సవాలు వెలుపడ్డాయని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు హర్షం వెలబుచ్చారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏపీలో సి పి ఎస్ ను అమల్లోకి తేగా, ఆ తరువాత సుమారు 10715 మంది ఉద్యోగులను ఓ పి ఎస్ లో కి చేర్చి అర్హత ఉన్న జగన్ రెడ్డి పట్టించుకోకుండా వదిలేశారని, 2023లో మరోసారి కేంద్ర ప్రభుత్వం ఇదే అంశంపై స్పష్టత ఇచ్చిందని, అయినా జగన్ రెడ్డి పట్టించుకోలేదని, ఓ పి ఎస్ కి అర్హులైనప్పటికి సిపిఎస్ లో ఉన్న వేలాది మంది ఉద్యోగులను మానసిక శోభకు గురి చేశారని, నాడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని 2019 ఎన్నికల కు ముందు ఊరూరా తిరిగి ఇచ్చిన హామీ జగన్ రెడ్డి రద్దు చేయలేదు సరి కదా ఓపిఎస్ ను పట్టించుకోలేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి ఉద్యోగ సంఘాల పట్ల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా, ఉద్యోగ సంఘాల తో ఉన్నారని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు దాచుకున్న సుమారు 30 వేల కోట్ల రూపాయలు జగన్ రెడ్డి దారి మళ్లించి, ఉద్యోగ సంఘాలకు ద్రోహం చేసి, వారిపై అక్రమ కేసులు బనాయించి, మద్యం షాపుల దగ్గర, డ్యూటీలు వేయించి వేధించారని, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగ సంఘాలతో సమాసమై వారు ఇబ్బందులు సమస్యలు సావధానంగా విని జగన్ రెడ్డి ప్రభుత్వంలో నష్టపోయిన విషయాలపై చర్యలు తీసుకొని వారి దాచుకున్న సొమ్ములో ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు చెల్లించారని, నేడు ఉద్యోగ సంఘాలు పదవీ విరమణ వయసును పెంచి, 11,000 మంది సీపీఎస్ నుండి ఓ పి ఎస్ కి మార్చడం వల్ల ఉద్యోగ సంఘాల్లో వారి కుటుంబాల్లో హర్షాతిరేఖాలు వస్తున్నాయని, చంద్రబాబు పాలన అంటే విశ్వసనీయతకు మారుపేరని నాగ జగదీష్, బుద్ధ కాశీ విశ్వేశ్వర రావు, కాండ్రేగుల సత్యనారాయణ అన్నారు.

# దక్షిణ ఎనర్జీ కంపెనీ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి....

## ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్




మండలంలో జవహర్లాల్ నెహ్రూ ఫార్మా సిటీని ఆనుకొని ఇండస్ట్రియల్ పార్క్ ఫేస్ 3 లో గల దక్షిణ ఎనర్జీ కంపెనీలో మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. అనంతరం దక్షిణ ఎనర్జీ కంపెనీపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండస్ట్రియల్ పార్కులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులతో దక్షిణ ఎనర్జీ యాజమాన్యం 24 గంటల పాటు పరిచయం పని ఒత్తిడి ఈఎస్ఐ, పిఎఫ్ లేకపోవడం హాజరు పట్టిక నిర్వహించకపోవడం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇట్లాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ఆడిట్ నిర్వహించాలని ఇండస్ట్రియల్ పార్కులో కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఏ విధమైన చట్టాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఇండస్ట్రియల్ పార్కులో వందలాది మంది వలస కార్మికులను తీసుకొచ్చి 24 గంటలు పనులు చేయించి ఈ ప్రమాదాలకి కారణం అవుతున్నారని అన్నారు. యాజమాన్యాలు లాభాలే పరమార్థం ఎవరు ఇస్తున్నారు తప్ప కార్మికుల రక్షణ భద్రత సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ కి సిఐటియు ఫిర్యాదు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే అప్పలరాజు, చిన్నారావు, శేషు, రమణ, సత్తిబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.

## గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నరసరావుపేట జూన్ 25

రాష్ట్రవ్యాప్తంగా 191 గిరిజన సంక్షేమ గురుకులాల నందు గత 10, 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ కింద ఉపాధ్యాయులు సుమారుగా 1440 మంది పైచిలుకు ఉన్నారు. 2025 మెగా డీఎస్సీ వలన 1143 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం వల్ల ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నటువంటి 1118 మంది గిరిజన గురుకులాల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు విధుల్లో నుంచి తొలగించబడ్డారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. గురువారం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ2026 2027 విద్యా సంవత్సరానికి గాను 1400 మంది ఉపాధ్యాయులకు గాను 788 మంది ఉపాధ్యాయులకు మాత్రమే రెన్యువల్ ఇవ్వడం జరిగింది. ఇంకా 652 పైచిలుకమంది రెన్యువల్ ఆర్డర్ లేక ఏం చేయాలో అర్థంకాని దిక్కుతోచని పరిస్థితి నెలకొనడమే కాకుండా ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.. గత 10, 15 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమం గురుకులాలను నమ్ముకుని గిరిజన మారుమూల ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గిరిజన విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు విద్యను బోధించిన ఉపాధ్యాయులను కొనసాగించకపోవడం దారుణమని మండిపడ్డారు. 486 పీ జి టి పోస్టులను విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో డీఎస్సీ వలన తమకి ఇబ్బంది కలుగుతుంది. మా ఉద్యోగాలు పోతాయి మా కుటుంబాలు రోడ్డున పడతాయని 45 రోజులు నిర్విరామంగా ధర్నా చేసినప్పుడు సమ్మె విరమించినప్పుడు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మీ ఉద్యోగాలు ఎక్కడికి పోవు మిమ్మల్ని ఎప్పటిలాగానే కొనసాగిస్తామని మాట ఇచ్చి సమ్మె విరమింప చేశారు. నేటికీ ఆ ఉపాధ్యాయుల పోస్టులపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు.



విద్యాశాఖ మంత్రి లోకేష్ కలుగజేసుకొని 652 మందికి రేణు ఆర్డర్ 2026 27 విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఆర్డర్ ఇప్పించి కొనసాగింపు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కాబట్టి 652 మందిని కొనసాగించకుండా వారి కుటుంబాలను రోడ్డున పడేయడం సమంజసం కాదని పునరాలోచన చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ప్రభుత్వం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.

## గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్.

నరసరావుపేట/ జూన్ 25

రాష్ట్రవ్యాప్తంగా 191 గిరిజన సంక్షేమ గురుకులాల నందు గత 10, 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ కింద ఉపాధ్యాయులు సుమారుగా 1440 మంది పైచిలుకు ఉన్నారు. 2025 మెగా డీఎస్సీ వలన 1143 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం వల్ల ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నటువంటి 1118 మంది గిరిజన గురుకులాల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు విధుల్లో నుంచి తొలగించబడ్డారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. గురువారం నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ2026 2027 విద్యా సంవత్సరానికి గాను 1400 మంది ఉపాధ్యాయులకు గాను 788 మంది ఉపాధ్యాయులకు మాత్రమే రెన్యువల్ ఇవ్వడం జరిగింది. ఇంకా 652 పైచిలుకమంది రెన్యువల్ ఆర్డర్ లేక ఏం చేయాలో అర్థంకాని దిక్కుతోచని పరిస్థితి నెలకొనడమే కాకుండా ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు..





గత 10, 15 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమం గురుకులాలను నమ్ముకుని గిరిజన మారుమూల ప్రాంతాల్లో గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి గిరిజన విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు విద్యను బోధించిన ఉపాధ్యాయులను కొనసాగించకపోవడం దారుణమని మండిపడ్డారు. 486 పీ జి టి పోస్టులను విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గత సంవత్సరంలో డీఎస్సీ వలన తమకి ఇబ్బంది కలుగుతుంది. మా ఉద్యోగాలు పోతాయి మా కుటుంబాలు రోడ్డున పడతాయని 45 రోజులు నిర్విరామంగా ధర్నా చేసినప్పుడు సమ్మె విరమించినప్పుడు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మీ ఉద్యోగాలు ఎక్కడికి పోవు మిమ్మల్ని ఎప్పటిలాగానే కొనసాగిస్తామని మాట ఇచ్చి సమ్మె విరమింప చేశారు. నేటికీ ఆ ఉపాధ్యాయుల పోస్టులపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు.

విద్యాశాఖ మంత్రి లోకేష్ కలుగజేసుకొని 652 మందికి రేణు ఆర్డర్ 2026 27 విద్యా సంవత్సరానికి రెన్యువల్ ఆర్డర్ ఇప్పించి కొనసాగింపు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కాబట్టి 652 మందిని కొనసాగించకుండా వారి కుటుంబాలను రోడ్డున పడేయడం సమంజసం కాదని పునరాలోచన చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

# సమస్యల పై పోరాటానికి సిద్ధం: కల్వకుంట్ల కవిత

## – ఘనంగా అంబర్ పేట లో టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ

## – యువత రాజకీయాల్లోకి రావాలి

## – కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## – పేద బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నాం

హైదరాబాద్ జూన్ 25():

అంబర్ పేట నియోజకవర్గంలో మహంకాళి దేవాలయం ఎదురుగా టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేతుల మీదుగా జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రవీణ్ ముదిరాజ్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తులో నిర్వహించారు. అంబర్ పేట నియోజకవర్గం నాయకులు అభిలాష్ గౌడ్ మరియు హైమద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రానున్న రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, బడుగు బలహీన వర్గాలకు అండగా మేమున్నామని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజా సమస్యలపై పోరాటానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని, యువత రాజకీయాల్లోకి




రావాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ముఖ్యంగా ఉచిత విద్య ఉచిత వైద్యం సామాజిక తెలంగాణ రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ బహుదూర్ పుర ఇంచార్జ్ సోను భాయ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నందాల అనిల్



కుమార్, రాజు, నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సర్వే (SIR) ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిది )

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీూలు) ఇంటింటి సర్వే ప్రక్రియను మండల పరిధిలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ హరి సింగ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఓటరుకు రెండు ఫారాలు అందజేయడంతో పాటు బీఎల్ఓలకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత బీఎల్ఓకు తెలియజేసి సరిచేసుకోవాలని ప్రజలకు సూచించారు.

అలాగే, కావాలని తప్పుడు సమాచారం అందించిన వారి విషయంలో ఫారంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తబిత , మద్దిరాల జి పి ఓ సతీష్, గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు,



బి ఎల్ ఓ కాటి అంజలి,వార్డు సభ్యులు మల్యాల రామ్మూర్తి బిఆర్ఎస్ గ్రామ పార్టీ బి ఎల్ ఎ వడ్డాణం మధుసూదన్, మల్యాల నరసయ్య బాష బోయిన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్ ఎస్టేట్

26 శుక్రవారం జూన్ 2026

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

## - త్యాగానికి ప్రతీక మొహర్రం

## - దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి మల్లేపల్లి

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం మొహర్రం సందర్భంగా కొండమల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... కులాల మతలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం అని ఆయన అన్నారు.ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని తెలిపారు.ఈ పవిత్ర మొహర్రం సందర్భంగా ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని అని ఆయన కోరారు.త్యాగాలను స్మరించుకుంటూ ముస్లిం సహోదరులు మొహర్రంను జరుపుకుంటారని అన్నారు.పీరీల పండుగ పేరుతో తెలంగాణ ప్రజలు సహోదర భావంతో, కులమతాలకు అతీతంగా పాల్గొంటారని అన్నారు.ఉత్సాహం, విషాదం కలగలిపి దూలలాడుతూ, నిప్పుల గుండం మీద నడుస్తూ, మత సామరస్యాన్ని చాటుతూ పల్లె నుండి పట్నం దాకా సాగే పీరీల వేడుక, గంగా జమున సంస్కృతికి అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్రంలో లౌకికవాదానికి గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.అనంతరం మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ లోని ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు



హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్‌కు వెళ్లే ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ (జవీజ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడు కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ అధ్యక్షతన మాదాపూర్‌లోని సీఎంసీ (జఎవతీఖఝఒ వీబఅఆఎఅజూఖశ్రీ జశీతీజూశీతీథ్‌అశీఅ) కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గచ్చిబౌలిలోని క్యూ-సిటీ కూడలి నుంచి ఐఆర్‌డీఏ కూడలి వరకు ఉన్న కీలక రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేస్తూ సీఎంసీ తీర్మానం చేసింది. దీనికి సంబంధించిన అఫీషియల్ ప్రపోజల్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. అమెరికా కాన్సులేట్ పక్కనే ఈ రోడ్డు ఉండటం, అంతర్జాతీయంగా హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లీగల్ డెసిషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది.సీఎంసీ పరిధి నుంచి హైడ్రాకు రూ.20.60 కోట్ల నిధులు ఇవ్వాలనే ప్రతిపాదనపై ఈ మీటింగ్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మిగిలిన 3 కార్పొరేషన్లలో కూడా ఈ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ అంశం ఇంకా పెండింగులోనే ఉన్నందున, దీనిపై ఒక ఫైనల్ సొల్యూషన్ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాయాలని జయేశ్ రంజన్ నిర్ణయించారు. సమావేశంలో ఆమోదం పొందిన మరికొన్ని కీలక తీర్మానాలు:

క్రీడా వసతులు: శేరిలింగంపల్లి జోన్‌లోని ఐదు ప్రధాన ప్రాంతాల్లో సీఎస్సార్ (జూ=) నిధులు, పీపీపీ (ఞఞఞ) పద్ధతిలో ఆధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల డెవలప్‌మెంట్.

గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్: అమెజాన్ (ూఎఝఓశీఅ) సంస్థ భాగస్వామ్యంతో డెలివరీ బాయ్స్, గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా 'ప్రాజెక్ట్ ఆశ్రయ్ - రెస్ట్, వెల్‌నెస్ కేంద్రాలు' ఏర్పాటు. శ్మశానవాటిక ఆధునికీకరణ: రూ.3 కోట్ల బడ్జెట్‌తో మాదాపూర్‌లోని శ్మశానవాటికను మరింత అభివృద్ధి చేయడం.వ్యర్థాల క్లియరెన్స్: ఐకియా (×ఖజూూ) స్టోర్ సమీపంలో పేరుకుపోయిన భారీ నిర్మాణ వ్యర్థాల కుప్పలకు శాస్త్రీయంగా పరిష్కారం చూపేందుకు ఒక స్పెషల్ కన్సల్టెన్సీ నియామకం. జీడిమెట్ల వార్డు కార్యాలయాన్ని ఎక్సైజ్ శాఖ అవసరాల కోసం కేటాయింపు.

# గంజాయి నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

## అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన భారీ గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. చోడవరంలోని గౌరవనీయ 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.హరినారాయణ ఈ మేరకు తీర్పును వెల్లడించారని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు.2016 సెప్టెంబర్ 26వ తేదీన కొత్తకోట అప్పటి సబ్-ఇన్స్పెక్టర్ డి.శేఖరం మరియు వారి సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు రావికమతం మండలం, దొండపూడి ఫారెస్ట్ చెక్ గేట్ వద్ద నిఘా పెట్టారు. ఆ సమయంలో కొత్తకోట వైపు నుండి వస్తున్న ూా 31 ఎఔ 8202 నంబర్ గల మహీంద్రా బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, ఊక బస్తాల మధ్య అక్రమంగా తరలిస్తున్న 610 కిలోల గంజాయి పట్టుబడింది.

పోలీసులు వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ గంట్యాడ చిట్టిబాబును అదుపులోకి తీసుకోగా, ఈ గంజాయి రవాణా వెనుక విసంశెట్టి ముసిలినాయుడు ఏ పోతురాజునాయుడు, విసంశెట్టి త్రిమూర్తులు ఏ మూర్తి మరియు వాహన యజమాని అడపా సత్తిబాబుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

ప్రాసెక్యూషన్ తరపున గౌరవ అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ కోర్టులో బలమైన సాక్ష్యాధారాలను, రికార్డులను ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో గౌరవ న్యాయమూర్తి నాల్గవ నిందితుడైన (ూా-4) డ్రైవర్ గంట్యాడ చిట్టిబాబుకు ఈ క్రింది విధంగా శిక్ష ఖరారు చేశారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.జరిమానా: ₹1,00,000/- జరిమానావిధించారు.జరిమానా చెల్లించని యెడల మరో 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష.స్వాధీనం: కేసులో పట్టుబడిన 610 కిలోల గంజాయిని కోర్టు సీజ్ చేసింది.ఈ కేసులోని మిగిలిన ముగ్గురు నిందితులు (ూా-1, ూా-2, ూా-3) ప్రస్తుతం పరారీలో ఉన్నారు).ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన నాటి దర్యాప్తు అధికారి, అప్పటి కొత్తకోట ఎస్సై డి.శేఖరం, ప్రాసెక్యూషన్ ను సమర్థవంతంగా నడిపిన అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ, ప్రస్తుత కొత్తకోట పోలీస్ సిబ్బందిని మరియు కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా ఇటువంటి కఠిన చర్యలు కొనసాగుతాయని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని ఎస్పీ గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ .రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అదేశాల మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామకృష్ణ (రాంకి ) మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు సూచనల మేరకు ఈరోజు అనకాపల్లి జిల్లా కసింకోట మండలశీ లో నరసాపురం డ్యాం మోటర్లు గేట్లు మరియు రిపేర్ నిమిత్తం ఎనిమిది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ప్రశాంతి కుమారి ఏ ఈ ప్రేమ్ కుమార్ నీటి సంఘం చైర్మన్ ఉప్పులూరి అప్పలనాయుడు . చంద్రశేఖర్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మజ్జి కుమార్ జనసేన నాయకులు కార్యకర్తలు సింహాద్రి మజ్జి సూర్యప్రకాష్ కసింకోట మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు మసాలా నానాజీ చిట్టిబాబు మజ్జి ప్రసాద్ టెరపల్లి శ్రీను కోటినాయుడు కుమార్ మరియు 6కూటమి నాయకులు పాల్గొన్నారు

# పాలిసెట్ -2026 కౌన్సిలింగ్ విడుదల

పాలిసెట్-2026లో అర్హత సాధించిన అభ్యర్థుల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ షెడ్యూల్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్, అనకాపల్లి పాలిసెట్ హెల్ప్‌లైన్ సెంటర్ విడుదల చేసింది. అభ్యర్థులు జూన్ 24 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ల ధృవీకరణ, ఫీజు చెల్లింపు, అభ్యర్థి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.ఓ సి, బి సి అభ్యర్థులు రూ.700, ఎస్ సి , ఎస్ టి అభ్యర్థులు 250 రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం అర్హులైన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ర్యాంకుల వారీగా జూన్ 25 నుంచి జూలై 1 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నారు.వెబ్ ఆప్షన్ల నమోదు జూన్ 29 నుంచి జూలై 3 వరకు కొనసాగనుండగా, జూలై 4న ఆప్షన్ల మార్పునకు అవకాశం కల్పించారు. జూలై 6న సీట్ల కేటాయింపు ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి తమకు నచ్చిన కోర్సులు, కళాశాలలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలని, ఆప్షన్లను సేవ్ చేసి ఫ్రీజ్ చేయాలని అధికారులు సూచించారు. పూర్తి వివరాలకోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రభుత్వ పాలిటెక్నిక్, అనకాపల్లి కోఆర్డినేటర్ వి.ఎన్.ఎస్. శ్రీనివాసులు తెలిపారు.

## శ్రీ వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన ...



మండలంలోని బవులువాడ గ్రామంలోని కొండపై నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రాంకీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామ్కీ ని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నిర్మాణ పనులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు



పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అయ్యప్ప దేవాలయంలో ఉదయం నుంచి స్వామివారికి విశేషమైన అభిషేకములు అర్చనలు భక్తులు నిర్వహించారు. ఆలయంలో అన్న ప్రసాద వితరణ జరిగినది. సాయంకాలం ఆరు గంటల నుండి బొండాడ ప్రమీల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణ ఘనంగా నిర్వహించారు. ఈ పారాయణం లో ఎంతోమంది మహిళలు విచ్చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మద్దుల రామకుమార్ కొండలరావు స్వామి కెవి సత్యనారాయణ పట్నాల కృష్ణమోహన్ పర్వతనేని శ్రీనివాస్ బొండాడ నాగరాజు ప్రకాష్ స్వామి గ్రంధి మాణిక్యాలరావు సాయి కుల వంతు విద్యార్థులు హాజరయ్యి అన్ని కార్యక్రమములు దిగ్విజయం పూర్తి చేశారు. ఈరోజు జరిగిన కార్యక్రమాలు ప్రతి బుధవారం జరుగుతాయి అని అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్యక్షులు లక్ష్మణరావు , సభ్యులు తెలిపారు.

# రైతులకు మొండిచేయి చూపిన చంద్రబాబు

## మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ



అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త మలశాల భరత్ ఆదేశాల తో జిల్లా అధ్యక్షుల బొడ్డెడ ప్రసాద్ సూచనలతో స్థానిక 81వ వార్డు వైసిపి ఇంచార్జ మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,80వ వార్డ్ ఇంచార్జ్ కె ఎం నాయుడు వైఎస్ఆర్సిపి బొడ్డేడ శివ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డేడ శివ మాట్లాడుతూ.. రైతులనుమోసం చేయడం లో సిఎం చంద్రబాబు నాయుడుకు ఎవరూ పోటీ రారని ఆవిషయంలో చంద్రబాబును గిన్నీసురికార్డు ఇప్పించాలన్నారు. మా ప్రభుత్వం 2019-2024 వరకు 5సం. పాటు ఆర్థిక బత్తిల్లు ఎన్ని ఉన్నా కరోనా వంటి అనేక అడ్డంకులు ఎదురైనప్పటికి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం 53.58 లక్షల రైతులకు క్రమంతప్పకుండా రైతుభరోసా అందిస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో రాజమండ్రి వేదికగా పి.ఎం కిషాన్కు అదనంగా 20,000 వేల రూపాయిలు ప్రతి రైతుకుటుంబానికి అదనంగా ఇస్తామని చెప్పి మాట తప్పి రైతులను మోసగించారన్నారు.80 వ వార్డు ఇంచార్జ్ కె యంనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అనడం దెయ్యాలు వేదాలు వల్లించడం వలె ఉందన్నారు. 53.58 లక్షలమందికి గత ప్రభుత్వం రైతుల కు అండగానిలిస్తే మీ కూటమి ప్రభుత్వం 7లక్షల మందిని నిర్దాక్షిణ్యంగా తొలంచి 46-85లక్షలు మందికి కుదించారు అన్నారు. అలాగే కౌలురైతులకు ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన గిరిజనులకు మొండి చెయ్యిచూపిం చారన్నారు. ఈ కార్యక్రమంలో 81 వ వైజ్ ప్రెసిడెంట్ సుంకర వెంకటేశ్వర రావు,రైతు విభాగం అధ్యక్షుడు ఆడారి బుచ్చి రాము,యూత్ ప్రెసిడెంట్ బుద్ధ జగన్,జనరల్ సెక్రటరీలు కాండ్రేగుల వెంకట సాంబ శివ,పెంటకోట సంతోష్,పట్టణ కార్యదర్శి వాసుపల్లి తాతీయలు,పట్టణ బూత్ కమిటీ కార్యదర్శి పేతకంశెట్టి గోపి,సీనియర్ నాయకులు చింతా కోటి తదితరులు పాల్గొన్నారు.




# మీ ఓటు వివరాలు సరిచూసుకోండి..

## తెలంగాణలో మొదలైన ఇంటింటి ఓటర్ల సర్వే

తెలంగాణలో ఓటర్ల జాబితాలో పేరుకుపోయిన తప్పులను సరిదిద్ది, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ' (Special Intensive Revision`SIR) పేరుతో నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించింది. ఈ ప్రక్రియ ద్వారా తప్పులు లేని, కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

ఇలా సాగనుంది సర్వే ప్రక్రియ

ఈ కార్యక్రమంలో భాగంగా, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) వారం రోజుల పాటు ప్రతి ఇంటికీ వెళ్లి ముందుగా ముద్రించిన ఓటరు ఫారాలను పంపిణీ చేస్తారు. ఈ ఫారాలు ఒరిజినల్, డూప్లికేట్ కాపీలతో ఉంటాయి. ఓటర్లు తమకు అందిన ఫారంలోని ఒరిజనల్ కాపీలో వివరాలను నింపి, బీఎల్ఓలు రెండోసారి వచ్చినప్పుడు వారికి అందజేయాలి. ఫారం స్వీకరించిన తర్వాత బీఎల్ఓలు ఓటర్లకు రసీదు ఇస్తారు. డూప్లికేట్ కాపీని ఓటర్లు తమ వద్ద ఉంచుకోవాలి. సర్వే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, ఫారమ్‌ను తలుపు వద్ద ఉంచి వెళ్తారు. ఓటరు అందుబాటులో లేకపోతే, కుటుంబంలోని పెద్దవారికి ఫారం అందజేస్తారు. ప్రతి బీఎల్ఓ సుమారు 800 నుంచి 1,000 మంది ఓటర్ల వివరాలను పర్యవేక్షిస్తారు.

ఆన్‌లైన్ సేవలు, కీలక సూచనలు

ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా సరిచేసుకోవచ్చని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈసీఐ యాప్ ద్వారా గానీ, ఒశీవతీం.వఙఱ.ఱఅ వెబ్‌సైట్‌లో గానీ ఫారాలను సమర్పించవచ్చని సూచించారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన ఫారాలు నేరుగా సంబంధిత పోలింగ్ స్టేషన్ లేదా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)కు చేరుతాయి. ఒకవేళ బీఎల్ఓలు ఇంటికి రాకపోయినా, ఫారం అందకపోయినా.. ఎవశీవశ్రీఖఅస్త్రుఖఱ.ఆఱఎ.ఱఅ వెబ్‌సైట్‌లోని ఫోన్ నంబర్ల ద్వారా లేదా 'బుక్ ఏ కాల్ విత్ బీఎల్ఓ' సదుపాయం ద్వారా వారిని సంప్రదించవచ్చు. ఈ సర్వే సందర్భంగా ఓటర్ల నుంచి ఎలాంటి పత్రాలు సేకరించబోమని అధికారులు స్పష్టం చేశారు.

90 లక్షల ఓట్లలో లోపాల వల్లే..

రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు 90 లక్షల మంది ఓటర్ల వివరాల్లో కొన్ని లోపాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భారీ వ్యత్యాసాల నేపథ్యంలోనే జాబితాను పూర్తిస్థాయిలో సరిదిద్దేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ బృహత్తర ప్రక్రియ కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 36,000 మంది బీఎల్ఓలను నియమించారు. వీరి పనితీరును పర్యవేక్షించేందుకు 3,500 మంది సూపర్‌వైజర్లు, వారిపైన 1,000 మందికి పైగా సీనియర్ అధికారులు ఉంటారు.

ముఖ్యమైన తేదీలు

సర్వే ముగింపు: జులై 27

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ: జులై 31

అభ్యంతరాల స్వీకరణ: జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు

అభ్యంతరాల పరిష్కారం: జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు

తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్ 1

ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించి, తమ ఓటు వివరాలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది.

# రిటైర్మెంట్ తర్వాత సీఎస్‌కు కీలక పదవి..

## 'ఇన్వెస్ట్ తెలంగాణ' ఎండీగా నియామకం?



రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను భారీ స్థాయిలో ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఇన్వెస్ట్ తెలంగాణ' (Invest Telangana) పేరుతో ఒక ప్రత్యేక పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నూతన ఏజెన్సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. పెట్టుబడిదారులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేయడం, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేయడం వంటివి ఈ ఏజెన్సీ ప్రధాన విధులుగా ఉండనున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (+జజ) వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇందులో ఒక 'ఇన్వెస్ట్ సెల్'ను కూడా ఏర్పాటు చేయనున్నారు. గత మే నెలలో ఐటీ, పరిశ్రమల శాఖలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పెట్టుబడుల ఆకర్షణలో దూకుడుగా వ్యవహరించేందుకు తమిళనాడు, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ ఏజెన్సీకి ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు, కీలక రంగాలకు వేర్వేరుగా డైరెక్టర్లను నియమించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన కె. రామకృష్ణారావు జూన్ 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆర్థిక, పరిపాలనా రంగాల్లో ఆయనకు ఉన్న అపార అనుభవాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే ఆయనకు ఎండీ బాధ్యతలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుగా నియమించే అంశంపై కూడా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.

# తెలంగాణలో జనసేన జోరు... భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ మొదలుపెట్టారు.

రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న విద్యావంతులు, సామాజికవేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్/ఐపీఎస్ అధికారులు, తటస్థులను లైన్‌లోకి తెచ్చే బాధ్యతను ఈ ఏడుగురు సభ్యులకు అప్పగించారు.

తెలంగాణ జాయినింగ్స్ కమిటీ సభ్యులు:

ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

డా. గడల శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర మాజీ మెడికల్ డైరెక్టర్)

గొట్టిముక్కల నరేష్ రెడ్డి

అబ్దుల్ హనీఫ్

అల్లాడి తనీష్ (సినీ నటుడు)

చిరాగ్ ప్రజీత్ గౌడ్

మేడూరి సరస్వతి (తెలంగాణ రాష్ట్ర మాజీ డీసీపీ)

తెలంగాణ వ్యాప్తంగా వస్తున్న చేరికల విజ్ఞప్తులను ఈ జాయినింగ్స్ కమిటీ మొదట క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ తర్వాత ఆ రిపోర్టులను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి క్లియరెన్స్ చేసి, నేరుగా అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తారు. అనంతరం పవన్ ఇచ్చే దిశా నిర్దేశం మేరకు త్వరలోనే హైదరాబాద్ వేదికగా భారీ ఎత్తున చేరికల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించనున్నారు.

# టీఆర్డిఎల్ ఆధ్వర్యం లో ఈ నెల 27 న మెగా జాబ్ మేళా

## – టీఆర్ఎల్డి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్ వెల్లడి




తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయాధారిత వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు,ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, హెల్త్కేర్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన 100కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించ బడతాయని, వరంగల్ పరిసర జిల్లాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనడానికి ఎటువంటి రుసుము లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), మాజీ ప్రొఫెసర్ వెంకటనారాయణ, మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. నాగరాజు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా, అవినీతి రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో "లక్ష్యం కోసం లక్ష సైన్యం" కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధికార ప్రతినిధి గౌర బీరప్ప మాట్లాడుతూ రానున్న నల్గొండ– వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ తరపున కపిలవాయి దిలీప్ కుమార్ పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.ఈ విలేకరుల సమావేశంలో టీఆర్ఎల్డీ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, టీఆర్ఎల్డీ యువజన విభాగం అధ్యక్షులు రా కుమార్ రెడ్డి, టీఆర్ఎల్డీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, టీఆర్ఎల్డీ రాష్ట్ర కోశాధికారి గిరి కుందే, రాష్ట్ర కార్యదర్శి కోటి, ప్రధాన కార్యదర్శి నరసింహారావు,టీఆర్ఎల్డీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవసేవ సేవ దృక్పథంతో ప్రతి ఒక్కరు పని చేయాలి

## – జమలాపురం మోహన్ రావు,




మానవ సేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో పనిచేయాలని గ్రామ సర్పంచ్ జములపురం మోహన్ రావు అన్నారు, బుధవారం రోజున రంగయ్యపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సిబ్బంది లంసాని రమాదేవి నిర్వహించినటువంటి మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సేవాదృక్పథంతో ముందు ఉండాలని అనుక్షణం ఆ భగవంతుడు ఆశీస్సులు సేవ రూపంలో అందుతాయని ఈ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ కి . సహకరించిన ఆజర హాస్పిటల్ యాజమాన్యానికి మరియు లయన్స్ క్లబ్ యాజమాన్యాన్ని అభినందిస్తూ వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు . గ్రామంలోఅనేకమంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న సందర్భంలో ఈ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారూల సంఘం గ్రామంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించి సేవ దృక్పథాన్ని అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలోఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకొని ఆరోగ్య సమస్యలకు వైద్య నిపుణుల చేత సలహాలు సూచనలు పాటించాలని వారు అందించే మెడిసిన్స్ తూచా తప్పకుండా ఆచరించాలని అన్నారు. ప్రజ్వల్ గ్రామ క్షేత్ర సిబ్బంది రమాదేవి మాట్లాడుతూ... మెగా హెల్త్ క్యాంపులో వివిధ రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలకు పురుషులు 98 మంది స్త్రీలు 84 మంది వైద్య సలహాలు తీసుకోవడంతో పాటు ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా అవసరమాగు మందులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజర హాస్పిటల్ యాజమాన్యం మరియు లయన్స్ క్లబ్ కంటి పరీక్ష పరీక్ష నిర్వాహకులు వెంకటనారాయణ ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పాష ,అఖిల్ రచన మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి – రవి గ్రామస్తులు పాల్గొన్నారు...

# రెండు చోట్ల ఓట్లు ఉంటే క్రిమినల్ కేసులు



ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమానికి ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐఆర్–2026 అమలు విధానం, ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటర్ల బాధ్యతలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి ప్రత్యేక ప్రజెంటేషన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం పూరించే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సరైన సమాచారం చేరవేసే విషయంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎస్ఐఆర్ పై అపోహలు, అనుమానాలు తొలగించి అవగాహన పెంపొందించడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఓటర్ ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ముందస్తు ఎస్ఐఆర్ ప్రక్రియ సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. వరంగల్ పశ్చిమలో 68 శాతం, పరకాలలో 87 శాతం మేర మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్)–2026లో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే హౌస్–టు–హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఓటర్ కి ఎన్యుమరేషన్ ఫారమ్ అందజేసి, ఇంట్లో లేని వారిని కనీసం మూడు సార్లు సందర్శించాలని ఆదేశించారు. 2002 ఓటరు జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లకు ఈ దశలో ఎటువంటి సహాయక పత్రాలు అవసరం లేదని, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున, ఫారమ్‌ల పంపిణీ, సేకరణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో షిఫ్టెడ్ ఓటర్లు, అద్దె నివాసితులు, కొత్తగా వచ్చిన వారి వివరాలను నమోదు చేసి, అవసరమైతే ఫారమ్–8 ద్వారా బదిలీ చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ ఫారమ్–6 అందించి కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, మరణించిన లేదా నివాసం మార్చిన ఓటర్ల వివరాలను తగిన ఆధారాలతో నమోదు చేయాలని, ఆధారాలు లేకుండా ఏ పేరును తొలగించ రాదని స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు, బహుళ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం సవరిస్తామని చెప్పారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉండటం లేదా తప్పుడు వివరాలు సమర్పించడం చట్టవిరుద్ధమని, సంబంధిత వ్యక్తులపై నిబంధనల మేరకు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసిఐ సెక్షన్ 31 ప్రకారం రెండుచోట్ల ఓటు హక్కు కలిగి వుండటం నేరమని, దీనికి సదరు వ్యక్తులపై చట్ట ప్రకారం సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతోందని అన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, 1800 425 1126 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేకరించిన వివరాలను అనంతరం ఆన్‌లైన్ లో నమోదు చేసి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్–2026 విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్ఓ కె. శ్రీనివాస్, డీపీఆర్ఓ అయూబ్ అలీ,ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
26 శుక్రవారం జూన్ 2026

# ఈ సినిమా హాలీవుడ్ హద్దులను చెరిపేసింది: ప్రియాంక చోప్రా

వరల్డ్ స్టార్ ప్రియాంక చోప్రా, చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాలనుకునే కొత్త టాలెంట్‌కు ఇప్పుడు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక మంచి ఆలోచన ఉంటే చాలు, తక్కువ బడ్జెట్‌తోనూ ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించవచ్చని, ఇటీవల విడుదలై సంచలనం సృష్టించిన హారర్ సినిమా 'అబ్సెషన్' దీనికి చక్కటి ఉదాహరణ అని ఆమె పేర్కొన్నారు. బుధవారం కేన్స్ లయన్స్ సదస్సులో పాల్గొన్న ప్రియాంక, మారుతున్న సినిమా ప్రపంచంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'అబ్సెషన్' వంటి సినిమాలతో హాలీవుడ్ హద్దులు చెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు."మీ దగ్గర ఒక ఐడియా ఉంటే, దాన్ని షూట్ చేసి యూట్యూబ్‌లో పెట్టండి. అది 'అబ్సెషన్' లాంటి పెద్ద హిట్ సినిమా కూడా కావచ్చు. వినోద రంగంలో ఉండటానికి ఇది సరైన సమయం, ఎందుకంటే ఇప్పుడు మీ ఆలోచనలే మీ ఆస్తి" అని ప్రియాంక తెలిపారు. ఒకప్పుడు పరిస్థితి ఇలా ఉండేది కాదని ఆమె గుర్తుచేసుకున్నారు.గత పదేళ్లుగా హాలీవుడ్‌లో కెరీర్ నిర్మించుకుంటున్న ప్రియాంక, తాను పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పుడు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. "మా తల్లిదండ్రులు డాక్టర్లు. మాకు ఇండస్ట్రీలో ఎవరూ తెలియదు, ఎలా ముందుకు వెళ్లాలో కూడా అవగాహన లేదు. అప్పట్లో సినిమా అనేది కొందరికే పరిమితమైన రంగం" అని అన్నారు.తన కెరీర్ తొలినాళ్లలో భారతీయ సినిమాలు ఎప్పటికీ హాలీవుడ్ అంతటి ప్రపంచ స్థాయికి చేరలేవని చాలామంది అనేవారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఫిల్మ్ మేకర్స్‌ను, మంచి ఐడియాలు ఉండి అవకాశాలు రాని వారిని ప్రోత్సహించేందుకు తాను నిర్మాణ సంస్థను ప్రారంభించినట్టు వెల్లడించారు. హిందీలో ఎందరో గొప్ప దర్శకులు, నటులతో పనిచేశానని, కానీ హాలీవుడ్‌లో ఆ స్థాయిలో ఇంకా విభిన్నమైన పాత్రలు చేయలేదని, ఆ దిశగా ప్రయత్నిస్తున్నానని ప్రియాంక తెలిపారు. స్ట్రీమింగ్ సర్వీసులు, కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు అన్ని భాషల కంటెంట్‌ను చూడటం మొదలుపెట్టారని



ఆమె అభిప్రాయపడ్డారు.

# జక్కన్న ఓ కొత్త దర్శకుడిలా కష్టపడతారు : పృథ్వీరాజ్ సుకుమారన్

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి పనితీరు, ఆయన అంకితభావం గురించి మలయాళ అగ్ర కథానాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'వారణాసి'లో పృథ్వీరాజ్ ప్రతినాయకుడు 'కుంభ' పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ అనుభవాలను ఆయన తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు.హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు కలిసి పనిచేసిన దర్శకులలో రాజమౌళి అత్యంత శ్రమజీవి. తొలి సినిమా అవకాశం కోసం దశాబ్దాలుగా వేచి చూస్తున్న ఓ నూతన దర్శకుడిలో ఉండే తపన, ఉత్సాహం ఆయనలో కనిపిస్తాయి. ప్రతి సన్నివేశాన్ని ఎంతో



ఉత్సాహంతో, పూర్తి సన్నద్ధతతో ఆయన చిత్రీకరిస్తారు" అని ప్రశంసించారు.

'వారణాసి' సెట్స్‌లోని కఠినమైన పనివేళలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఉదయం 7 గంటలకు చిత్రీకరణ ప్రారంభం కావాల్సి ఉంటే, రాజమౌళి తెల్లవారుజామున 5:15 గంటలకే సెట్స్‌కు చేరుకుంటారని, నటీనటులు రాకముందే తన బృందంతో కలిసి పలుమార్లు రిహార్సల్స్ పూర్తి చేస్తారని వెల్లడించారు. భోజన విరామం కేవలం 20 నిమిషాలు మాత్రమే ఉంటుందని, ఒక్కోసారి ఆశించిన అవుట్‌పుట్ కోసం ఒకే సన్నివేశానికి 90కి పైగా టేకులు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. నటీనటులకు హావభావాలను వివరించేటప్పుడు రాజమౌళి స్వయంగా నటించి చూపిస్తారని, ఆయనలోని నటుడు అద్భుతమని కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా 2027, ఏప్రిల్ 7న విడుదల కానున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' పాత్రలో, ప్రియాంక చోప్రా జోనాస్ 'మందాకిని' పాత్రలో నటిస్తున్నారు. రాజమౌళితో పనిచేయడం ఒక నటుడిగా, వ్యక్తిగా తనకు గొప్ప అభ్యాస అనుభవాన్ని ఇస్తోందని పృథ్వీరాజ్ పేర్కొన్నారు.

# కృతి శెట్టి పారితోషికం- బ్రాండ్ పబ్లిసిటీ ఆదాయం రేంజ్?

టాలీవుడ్ లో -ఉప్పెన- చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిన బ్యూటీ కృతి శెట్టి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉండటమే కాకుండా సోషల్ మీడియా వేదికగా వాణిజ్య ప్రకటనల (బ్రాండ్ ప్రమోషన్స్) ద్వారా భారీగా ఆర్జిస్తోంది. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్లతో పాటు క్రేజీ బ్రాండ్స్ ప్రమోషన్లను షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. కృతి శెట్టి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసే ఒక్కో యాడ్ కోసం ఎంత డిమాండ్ చేస్తోంది? లూయిస్ వీట్టన్ బ్రాండ్ ప్రమోషన్ కోసం ఏడాది కాంట్రాక్ట్‌కు గానూ ఎంత పారితోషికం అందుకుంటుందనేది ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.

తాజాగా కృతి శెట్టి గ్లోబల్ లగ్జరీ బ్రాండ్ లూయిస్ వీట్టన్ ప్రమోషనల్ ఫోటోషూట్‌ను అభిమానులతో షేర్ చేసింది. హైదరాబాద్‌లో జరిగిన లూయిస్ వీట్టన్ కారవాన్ ఈవెంట్‌లో పాల్గొన్న కృతి శెట్టి దానికి సంబంధించిన స్టైలిష్ ఫోటోలను షేర్ చేసింది. లగ్జరీ బ్రాండ్ల ప్రమోషన్స్‌కు కేరాఫ్‌గా మారుతున్న కృతి.. కేవలం ఫ్యాషన్ బ్రాండ్స్ మాత్రమే కాకుండా ప్రముఖ బ్యాంకింగ్ సర్వీస్ -మాస్టర్ కార్డ్ ఇండియా- వాణిజ్య ప్రకటనలో బాలీవుడ్ యంగ్ హీరో ఇషాన్ ఖట్టర్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం.బ్రాండ్స్ ఎంపికలో వైవిధ్యాన్ని చూపిస్తున్న కృతి శెట్టి, ప్రముఖ జువెలరీ సంస్థ -ఇంద్రియ జువెలర్స్- ప్రకటనలోనూ నటించి మెప్పించింది. అక్షయ తృతీయ సందర్భంగా సంప్రదాయబద్ధమైన



టెంపుల్ గోల్డ్ జువెలరీ ధరించి చేసిన ఈ ప్రమోషనల్ వీడియో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నతనం నుండి తన కుటుంబంలో ఉన్న సాంప్రదాయాలు, గుడి సందర్శనల జ్ఞాపకాలను ఈ ప్రత్యేకమైన జువెలరీ కలెక్షన్ ప్రతిబింబిస్తోందని కృతి శెట్టి ఈ సందర్భంగా పేర్కొంది. బ్రాండ్స్ ని ఇన్ స్టాలో ప్రమోషన్స్ చేయడం కోసం ఒక్కో పోస్టుకు 2లక్షల వరకూ ఛార్జ్ చేస్తోందట. అలాగే ఒక్కో కాంట్రాక్టుకు 20లక్షల నుంచి 30లక్షల వరకూ అందుకుంటోందని సమాచారం. ఇక నటిగాను ఒక్కో సినిమాకి .. ప్రాజెక్ట్ స్థాయిని బట్టి కృతి శెట్టి సుమారు 50 లక్షల నుండి 1 కోటి వరకు పారితోషికం తీసుకుంటున్నారు. 2021లో భారీ విజయం సాధించిన తన తొలి చిత్రం -ఉప్పెన- కోసం ఈ యంగ్ బ్యూటీ 6లక్షల పారితోషికం తీసుకుంది. ఆ తర్వాత తన రేంజ్ 50లక్షలకు పెరిగింది.ఒకవైపు బ్రాండ్ ఎండార్స్‌మెంట్లతో దూసుకుపోతున్న కృతి శెట్టి, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో నటిగానూ మెప్పిస్తోంది. తాజాగా దర్శకుడు విఘ్నేష్ శివన్ కాంబినేషన్‌లో కృతి నటించిన -లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ- అనే చిత్రంలో నటించింది. ఈ సినిమాలో కృతి పోషించిన ధీమ అనే గ్లామర్ డాళ్ పాత్రకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. బాల్యంలో ఎదురైన కొన్ని చేదు అనుభవాల వల్ల ప్రేమ కోసం తపించే -ధీమ- లాంటి ఎమోషనల్ క్యారెక్టర్‌ను తాను వ్యక్తిగతంగా ఎంతో కనెక్ట్ అయి చేశానని, ప్రేమ అనేది ఎవరివద్దో సంపాదించుకునేది కాదని.. అది సహజంగా లభించేదనే సందేశం తనకు బాగా నచ్చిందని కృతి శెట్టి పేర్కొంది. కృతి నటించే తదుపరి సినిమాల వివరాలను త్వరలోనే వెల్లడించనుందిట.

# 9 ఏళ్ల ప్రేమకు శుభం కార్డు..

## ప్రియుడిని పెళ్లాడిన జబర్దస్త్ ఫైమా



ప్రముఖ టెలివిజన్ హాస్యనటి, జబర్దస్త్ ఫేమ్ ఫైమా తన తొమ్మిదేళ్ల ప్రేమ ప్రయాణాన్ని వివాహ బంధంతో సుసంపన్నం చేసుకున్నారు. తన చిరకాల ప్రియుడు ప్రవీణ్ నాయక్‌ను ఆమె పెళ్లాడారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓ రిజిస్టర్ కార్యాలయంలో అత్యంత నిరాడంబరంగా వీరి వివాహం జరిగింది. ఈ విషయాన్ని ఫైమా స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.తమ వివాహానికి సంబంధించిన ఛాయాచిత్రాలు, వీడియోలను పంచుకుంటూ ఫైమా ఒక భావోద్వేగపూరితమైన సందేశాన్ని రాశారు. "చాలామంది మమ్మల్ని అనుమానించారు, విమర్శించారు. మమ్మల్ని విడదీయాలని కూడా ప్రయత్నించారు. కానీ, మా తొమ్మిదేళ్ల నిబద్ధత అన్ని అడ్డంకులను అధిగమించి నిలబడింది. విడిపోవడానికి ఎన్ని కారణాలు ఉన్నప్పటికీ, మేం ఒకరినొకరు తోడుగా ఉండాలని నిశ్చయించుకున్నాం. ఇప్పుడు మేము అధికారికంగా దంపతులమయ్యాం" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.జబర్దస్త్, పటాస్ వంటి కార్యక్రమాలతో పాటు బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో ద్వారా ఫైమా తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. జబర్దస్త్‌లో ప్రవీణ్, ఫైమా జోడీగా నటించారు. ఆ సమయంలో వీరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ కాస్తా ప్రేమగా మారింది. అయితే, గతంలో వీరి మధ్య కొన్ని వ్యక్తిగత వివాదాలు తలెత్తాయనే వార్తలు వినిపించాయి. ప్రవీణ్‌కు వేరే అమ్మాయితో వివాహం జరిగిందని, వీరిద్దరూ విడిపోయారని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.అయినప్పటికీ, ఆ మనస్పర్థలన్నింటినీ పక్కనపెట్టి ఫైమా, ప్రవీణ్ ఇప్పుడు ఒక్కటయ్యారు. వీరి వివాహ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా, అభిమానులు, బుల్లితెర సహచరులు ఈ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తమ ప్రేమను గెలిపించుకున్నందుకు పలువురు వారిని అభినందిస్తున్నారు.

# శబరిమల యాత్ర పూర్తి..

## సినిమాలపై దృష్టి పెడతా : నటుడు రవి మోహన్



ప్రముఖ తమిళ నటుడు, నిర్మాత రవి మోహన్ (జయం రవి) తన శబరిమల యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. మే నెలలో చేపట్టిన అయ్యప్ప దీక్షను జూన్ 24న విరమించారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ముగిసిన అనంతరం, ఇకపై చిత్ర పరిశ్రమలో మరింత నిబద్ధతతో శ్రమిస్తానని ఆయన పునరుద్ఘాటించారు.యాత్ర ముగిసిన అనంతరం ఆలయం వద్ద దిగిన ఛాయాచిత్రాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ.. "ప్రతిరోజూ నేను మరింత శక్తిని పుంజుకుంటున్నాను. నాపై నిరంతరం ప్రేమను కురిపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ఆశీస్సులే నాకు ప్రేమ, గౌరవాన్ని తిరిగి ఇవ్వాలనే స్ఫూర్తినిస్తున్నాయి. నేను ఎదగాలని కోరుకునే వారందరి కోసం సినీ రంగంలో అలుపెరగకుండా కృషి చేస్తాను. అభిమానులు, పరిశ్రమ మిత్రులు, మీడియా నుంచి లభిస్తున్న ఆదరణకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. దైవశక్తే నన్ను ముందుకు నడిపిస్తోంది. స్వామియే శరణం" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.వ్యక్తిగత జీవితంలో విడాకుల ప్రక్రియ వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, రవి మోహన్ మే నెల మధ్యలో అయ్యప్ప మాల ధరించి దీక్ష చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం ఆధ్యాత్మిక ప్రశాంతత కోసమే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ సమయంలో సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.వృత్తిపరమైన విషయానికొస్తే, రవి మోహన్ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. యోగిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న 'యాన్ ఆర్డినరీ మ్యాన్' చిత్రానికి ఆయన దర్శకత్వం వహించనున్నారు. దీనితో పాటు, రాఘవ లారెన్స్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బెంజ్'లోనూ ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రంలో నివిన్ పౌలీ ప్రతినాయకుడిగా నటిస్తుండటం గమనార్హం.





